

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 21 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 22, డిసెంబర్ 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్








డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# రాష్ట్ర హక్కులను రక్షించుకుందాం !

తెలంగాణను కాపాడుకోవాలి

ప్రాణాలు పెట్టి తెచ్చుకున్న తెలంగాణ పాడైపోతుంది

పేదల సంక్షేమానికి దిక్కులేదు

మందకోడిగా ప్రాజెక్టుల నిర్మాణం

పాలమూరు రంగారెడ్డి ఎత్తి పోతల పథకంలో తట్టేడు మట్టీ తీసింది లేదు

ఆల్తు... ఫాల్తూ...ముచ్చట్లతో కాలం గడుపుతున్నారు

తెలంగాణ సమ్మెలిక అభివ ృద్ధి వెనుకబడిపోతుంది

420 హామీలలో ఎన్ని అమలు అవుతున్నాయి

ఎరువుల పంపిణీలలో మళ్లీ పాత పద్ధతిలో చెప్పుల లైన్లు పెరిగిపోతున్నాయి

సర్వ భ్రష్ట ప్రభుత్వం అంటున్న కేసీఆర్

తెలంగాణను దోచుకుంటే ఊరుకునేది లేదు

పచ్చి అబద్ధాలు పచ్చి మోసాలు చలామణి అవుతున్నాయి : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ప్రాణాలు పెట్టి తెచ్చుకున్న తెలంగాణ పాడైపోతుందని స్పందించిన మాజీ సీఎం కేసీఆర్ మాటలతో ఏకీభవించాల్సిందేనని డాక్టర్ బరిగెల శివ స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజలకు తెలియకుండానే రాష్ట్ర సంపాదనలను దోచుకుంటున్నారని దుయ్యపడ్డారు.నీళ్ల దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందని కేసీఆర్ మాటలతో ఏకీభవించాలన్నారు.గత ప్రభుత్వ హయాంలో వందల చెక్ డ్యాములు నిర్మించబడ్డాయని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టు నిర్మాణం మందకోడిగా సాగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.పచ్చి అబద్ధాలు పచ్చి మోసాలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిందని కేసీఆర్ పలికిన మాటలు నేడు రుజువు అవుతున్నాయన్నారు.సంక్షేమ పథకాల అమలుపై తీవ్రంగా విరుచుకుపడుతూ ప్రభుత్వానికి పేద ప్రజల సంక్షేమము అంటే ఏమాత్రం పట్టింపు లేనట్టుగా వ్యవహరిస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా దోపిడీ విచ్చలవిడిగా పెరిగిపోతుండగా ప్రభుత్వ విద్యా దోపిడీ కూడా అదే స్థాయిలో పెరిగిపోతుండడం ప్రధాన అంశంగా గమనించాలన్నారు.విశ్వవిద్యాలయాలలో ఎక్కడ చూసినా విచ్చలవిడి అవినీతి పెరిగిపోతుందన్నారు.విదేశాలలో చదువుకుంటున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు అంబేద్కర్ పేరు మీద కొంతమందికి,జ్యోతిరావు పూలే పేరు మీద మరి కొంతమందికి,గత ప్రభుత్వంలో 20 లక్షల వరకు ఫీజులు కట్టుటకు ఆర్థిక సహాయాన్ని అందించబడగా నేడు అట్టి పథకం మరుగున పడే ఆస్కారం ఏర్పడిందన్నారు.రైతులకు సరిగా ఎరువులు సరఫరా చేయలేని దుస్థితిలో ప్రభుత్వ పాలన సాగుతున్నందుకు సిగ్గుతో తొలగించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.రైతులకు సకాలంలో విద్యుత్ తో పాటు ఎరువులు, పంటలు పండించుకోవడానికి కావలసిన రైతు భరోసా ఆర్థిక సహాయం అతి తక్కువ మోస్తారులో అందించబడుతుండగా రైతులు పండించిన ధాన్యాలను కొనుగోలు చేయడానికి ప్రభుత్వ కేంద్రాల కన్నా ప్రైవేట్ కొనుగోలు కేంద్రాలు విచ్చినవిడిగా చెలామన సాగిస్తున్నాయన్నారు.రాష్ట్రంలో వడ్లు కొనడం లేదని రాష్ట్ర ప్రభుత్వం బోనస్ అన్నారే తప్ప దానికి దిక్కు లేదన్నారు. రాష్ట్రం పెట్టుబడులతో ముందుకు సాగుతుందని ప్రభుత్వం పదేపదే ప్రకటిస్తున్నప్పటికిని సోషల్ మీడియా

- మిగతా 2లో..

## రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హెూం'..

హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్, సీఎం రేవంత్ రెడ్డి

శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'ఎట్ హెూం'

సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో తేనీటి విందు

పలువురు రాజకీయ, పౌర ప్రముఖులకు రాష్ట్రపతి ఆతిథ్యం

2



## తదుపరి దశ ఓటర్ల జాబితా సవరణ తెలంగాణలోనే: సీఈసీ జ్ఞానేశ్ కుమార్

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవనుందన్న సీఈసీ


బీహార్‌లోని విజయవంతమైన నమూనాను ఇక్కడ అమలు చేయనున్నట్లు వెల్లడి

భారత ఎన్నికల వ్యవస్థకు బూత్ స్థాయి అధికారులే వెన్నెముక అని వ్యాఖ్య

పట్టణ ఓటర్ల ఉదాసీనత వల్లే పోలింగ్ శాతం తగ్గుతోందని స్పష్టం

2



## పౌల్ట్రీ చరిత్రలోనే తొలిసారి..

కొండెక్కిన కోడిగుడ్డు ధర!

రికార్డు స్థాయికి చేరిన కోడిగుడ్డు ధరలు

రిటైల్ మార్కెట్లో ఒక్కో గుడ్డు ధర రూ.8

ఉత్పత్తి తగ్గడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణం

మరో రెండు నెలల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం

4

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా సామాన్యుడి ఆయుధంగా Jai Bheem TV

# బోడ మధు లేని లోటును ఎవరూ.... పూడ్చలేరు

**సహృదయ మృదుశీలి బోడ మధు కానరాని లోకానికి వెళ్లారు**
**సోదర సమానులు బోడ డిన్న కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి**
**బోడ మధు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు జై భీం చైర్మన్**
**మాజీ కార్పొరేటర్ బోడ డిన్న తమ్ముడు మధు అకాల మరణం**
**పుట్టినరోజునే నెలమాసికం నిర్వహించడం హృదయ విదారకం**



**హన్మకొండ (జై భీమ్ న్యూస్)**

బోడ మధు లాంటి విశ్వాసపరున్ని సహృదయ భావం కలిగిన స్నేహశీలిని కోల్పోవడం భరించడానికి బాధని మిగిల్చిందని డాక్టర్ బరిగెల శివ బాధ వ్యక్తం చేశారు.మాజీ కార్పొరేటర్ బోడ డిన్న సోదరుడు బోడ మధు అకాల మరణం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే, ఈ రోజు మధు పుట్టినరోజు కావడం, అదే రోజున ఆయన నెలమాసికం నిర్వహించాల్సి రావడం కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులను కన్నీళ్లపాలు చేసింది. ఈ సందర్భంగా మధు చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించారు. మధు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బంధువులు, స్నేహితులు, స్థానికులు పాల్గొని తమ సంతాపాన్ని తెలియజేశారు. మధు ఎంతో మృదుస్వభావి, స్నేహశీలి వ్యక్తిగా అందరి మనసుల్లో స్థానం సంపాదించుకున్నారని, ఆయన అకాల మరణం తీరని లోటని పలువురు పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో బోడ డిన్న కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు, మధు ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మధు ఆత్మకు శాంతి చేకూరాలి భగవంతుని ప్రార్థించారు.

# రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హెూం'..

**హాజరైన గవర్నర్ జిష్ణుదేశ్, సీఎం రేవంత్ రెడ్డి**
**శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'ఎట్ హెూం'**
**సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో తేనీటి విందు**
**పలువురు రాజకీయ, పౌర ప్రముఖులకు రాష్ట్రపతి ఆతిథ్యం**







**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తన శీతాకాల విడిదిలో భాగంగా సికింద్రాబాద్‌లోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో 'ఎట్ హెూం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ తేనీటి విందుకు తెలంగాణ గవర్నర్ విషు?దేవ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు రాష్ట్ర ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్రపతి ఏటా చేపట్టే శీతాకాల పర్యటనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా శీతాకాల పర్యటన సందర్భంగా రాష్ట్రపతి హైదరాబాద్ రావడం ఆనవాయతీ. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలోని ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు, వివిధ రంగాల ప్రముఖులతో కలిసి 'ఎట్ హెూం' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. డిసెంబర్ 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్‌లోని కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్‌కు 'ప్రెసిడెంట్స్ కలర్స్' ప్రదానం చేయడం వంటి అధికారిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. తన పర్యటన ముగింపులో భాగంగా రాష్ట్ర ప్రముఖులకు ఈ విందును ఏర్పాటు చేశారు. ఈ ఎట్ హెూం కార్యక్రమంలో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కూడా పాల్గొన్నారు.

# రాష్ట్ర హక్కులను రక్షించుకుందాం

మొదటి పేజీ తరువాయి

మాధ్యమాలలో రాష్ట్ర పెట్టుబడులు 5 లక్షల 75 వేల కోట్లు రూపంలో తెలంగాణకు లభించాయని ప్రకటించుకుంటున్నప్పుడు ప్రజల ఆర్థిక అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం వెనుకబాటుతనాన్ని ఎందుకు ప్రదర్శిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ ఆంధ్ర బడాబాబుల చొరబడుతనం పెరిగిపోయి తెలంగాణ రాష్ట్రాన్ని విస్తృతంగా దోచుకునే వ్యాపార గుంపులు తయారయ్యాయన్నారు. ఆర్థిక సిరిసంపదలను దోచుకోవడమే కాకుండా ప్రధాన ప్రాంతాలలోని ఖరీదైన భూములను వ్యాపారాల రూపంలో కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేపట్టి మధ్యస్థంగా వదిలేసిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అన్నిటికి మరమ్మతులు చేసిందని నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులను పూర్తిగా పక్కన పెట్టి రైతులకు మోసం చేసే ప్రక్రియలకు పూనుకుంటున్నారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ నీటిని లిఫ్టిగేషన్ రూపంలో నేటి ప్రభుత్వం ఎంతో గొప్పగా వాడుకుంటుందని చెప్పకనే చెప్పారు.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టిన గత ప్రభుత్వం 170 టీఎంసీల నీటిని నిలువ చేస్తూ ఆయకట్టు ప్రాంతాల్లోని రైతులకు ఆయా ప్రాంతాలకు పెద్ద ఎత్తున న్యాయం చేయాలని తపించినప్పటికిని నేటి ప్రభుత్వం పాలమూరు ఎత్తిపోతల పథకంలో తట్టెడంత మట్టి తీయలేదనేది వాస్తవమన్నారు.మోసాలతో ప్రజలను ఎంతకాలం వంచించలేమని గుర్తు చేశారు.తెలంగాణ ఏర్పడడానికి ముందు ఉన్నటువంటి వివిధ రూపాల్లోని పాలసీల సొమ్ము 57 వేల కోట్ల రూపాయల వరకు ఉండగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 2.47లక్షల వరకు పెంచబడ్డాయన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని వంచించి దోచుకోవడంలో కేంద్ర ప్రభుత్వం ఆరితేరి పోయిందన్నారు.తెలంగాణ ఏర్పడే ముందు తెలంగాణ ప్రాంతం ఎంతైతే వెనుకబాటుతనాన్ని అనుభవించిందో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేంద్ర ప్రభుత్వంలో అంత ఆర్థిక వెనుకబాడుతనాన్ని అనుభవిస్తుందన్నారు. తెలంగాణను వంచించి ఏర్పడకుండా దోచుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రధాన నాయకులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నరన్నారు.సంక్షేమ పథకాల రూపంలో అర్రాస్ పాటలు పాడిన ప్రభుత్వం వాటిని అమలు పరచడంలో ఎంతో వెనుకబడిపోయిందన్నారు.గత ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి పారిశ్రామిక రంగం ఐటీ రంగం క్షేత్రస్థాయిలో అభివృద్ధి చెందాయని దానితో పాటు క్రైమ్ రేటు పూర్తిగా తగ్గిపోయి శాంతి భద్రతలు ప్రభుత్వాదినంలో ఉండేవంటూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో నడిరోడ్లపై హత్యలు,మర్డర్లు,మానభంగాలు, రేపులు,భూకబ్జాలు విపరీతంగా పెరిగిపోయాయని మాజీ సీఎం కేసీఆర్ పలికిన మాటలతో రాష్ట్ర ప్రజలు ఏకీభవించాల్సి ఉందన్నారు.ఎన్సీఆర్బి నివేదిక ఆధారంగా రాష్ట్రంలో 20 శాతం క్రైమ్ రేటు పెరిగిపోయిందని దానికి ప్రభుత్వ అసమర్థపు పాలనే కారణమన్నారు.తెలంగాణ ప్రాంతం పోరాటాలు చేసుకున్నది నీళ్లు నిధులు నియామకాలను అభివృద్ధి చేసుకోవడం కోసమేనని ప్రస్తుతం అవి అత్యంత దయనీయమైన స్థితిలో ఉన్నాయని వాటిని కాపాడుకోవడంలో తెలంగాణ ప్రజలు రక్షకులుగా నిలబడాలన్నారు.గత ప్రభుత్వం పంచిన పథకాల కన్నా ఎక్కువ పథకాలను అందిస్తామని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ వాటన్నిటిని విడమరుస్తుందని దానివల్ల రాష్ట్ర ఆర్థిక స్థోమతకు మించి హామీలను ఇచ్చిన ప్రభుత్వం గద్దెనెక్కాక హామీల రక్షణను ఆగం చేస్తుందన్నారు.రాష్ట్రంలో విద్య వైద్యం కుంటుపడుతుందని రెండు సంవత్సరాల పాటు ప్రజల అస్తవ్యస్తలు అనారోగ్య పరిస్థితులు ప్రభుత్వానికి పట్టింపు లేకుండా పోయిందన్నారు.ఏ ప్రభుత్వంలోనైనా లోపాలు ఉంటాయి గాని ప్రభుత్వ స్థాయికి మించిన లోపాలు కొనసాగించడం రాష్ట్ర ప్రజలపై తీవ్రమైన భారాన్ని పెట్టడమే అన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఆదివాసి పేద బిడ్డల ఎన్కౌంటర్లు పెరిగిపోతున్నాయని గుర్తు చేశారు.అందరూ ప్రజలను మోసగించాలని ప్రయత్నం చేసే వాళ్లే తప్ప ప్రజల మేలు కోరుకొని సహాయ పడదామనే నాయకులు దినదినానికి తగ్గిపోతున్నరన్నారు.రాష్ట్ర వనరులను రాష్ట్ర ఆస్తులను రాష్ట్ర ఆర్థిక స్థోమతలను కాపాడుకోవడంలో తెలంగాణ ప్రజలతో పాటు విద్యార్థి ఉద్యమకారులు ప్రజా సంఘాలు మేధావులు కవులు కళాకారులు ప్రభుత్వ అధికారులు ఐక్య సిద్ధపాటును కనపరుస్తూ ప్రాణాలు పెట్టి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# బౌద్ధ ధర్మానికి ఘన నివాళి





**నాచారం అంబేద్కర్ సర్కిల్‌లో వైభవంగా బౌద్ధ ధర్మ ర్యాలీ**
**జ్ఞాన ప్రచార సభ వ్యవస్థాపకులు,జ్ఞాన దళపతి నల్ల బాబు గారి పుట్టినరోజు**

**నాచారం (జై భీమ్ న్యూస్)**

సందర్భంగా హైదరాబాద్ నాచారం అంబేద్కర్ సర్కిల్‌లో నిర్వహించిన బౌద్ధ ధర్మ ర్యాలీ ప్రజా సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. బౌద్ధ ధర్మ సూత్రాలు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన బండారి లక్ష్మారెడ్డి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "బౌద్ధ ధర్మం సమానత్వం, కరుణ,అహింసను బోధిస్తుంది. సమాజంలో అసమానతలు తొలగి మానవ విలువలు పెంపొందాలంటే బౌద్ధ ధర్మ తత్వం ప్రతి ఒక్కరి జీవితంలో భాగమవ్వాలి" అని పేర్కొన్నారు. అంబేద్కర్ చూపిన మార్గమే భారతదేశానికి నిజమైన దిశానిర్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, మాజీ కార్పొరేటర్ గొల్లురి అంజయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బౌద్ధ సంఘాల ప్రతినిధులు, అంబేద్కర్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా బౌద్ధ ధర్మ నినాదాలు, అంబేద్కర్ ఆశయాలను ప్రతిబింబించే ఫ్లెక్సీలు, ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అంబేద్కర్ సర్కిల్ నుంచి నాచారం పరిసర ప్రాంతాల వరకు శాంతియుతంగా సాగిన ఈ ర్యాలీ ప్రజల్లో విస్తృత చైతన్యాన్ని కలిగించింది. మొత్తంగా, జ్ఞాన దళపతి నల్ల బాబు గారి పుట్టినరోజును పురస్కరించుకుని నిర్వహించిన ఈ బౌద్ధ ధర్మ ర్యాలీ బౌద్ధ తత్వానికి ఘన నివాళిగా, సామాజిక సమానత్వం కోసం సాగుతున్న ఉద్యమానికి మరో బలమైన అడుగుగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# నాణ్యమైన విద్య దేశాభివృద్ధికి దారితీస్తుంది: ఎంపీ ఖండ్రే

**బీదర్ జిల్లా (కర్ణాటక), జై భీమ్ న్యూస్ :**

గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలు నాణ్యమైన విద్యను పొందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఎంపీ సాగర్ ఖండ్రే అన్నారు. 20-12-2025న భాల్కి తాలూకాలోని బాలూర్ గ్రామంలో గౌతమ్ బుద్ధ విద్యా సంస్థ యొక్క విద్యాభారతి ఉన్నత ప్రాథమిక పాఠశాల కొత్త భవనం, వార్షికోత్సవం మరియు విగ్రహ ఆవిష్కరణ వేడుకను ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. 'దేశ భవిష్యత్తును విద్య ద్వారానే రూపొందించవచ్చు. బాబాసాహెబ్ అంబేద్కర్ కల ప్రకారం, విద్య దేశ సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక అభివృద్ధికి అనుకూలంగా ఉంటుంది' అని ఆయన అన్నారు. 'గ్రామీణ కార్మికుల ఆర్థిక సాధికారతకు దోహదపడే ఎం ఎన్ ఆర్ ఇ జి ఎ పేరును మార్చడానికి కొత్త బిల్లు కార్మికులను మోసం చేయడమే. దేశ రాజ్యాంగ హక్కు ద్వారా ఎన్నికైన నేను, రాజ్యాంగాన్ని రక్షించడానికి చాలా నిజాయితీగా చేస్తాను' అని ఆయన అన్నారు. బీదర్ విశ్వవిద్యాలయ సిండికేట్ సభ్యుడు విఠలదాస్ ప్యాగే మాట్లాడుతూ, 'విద్య ఒక గొప్ప ఆయుధం. విద్య ద్వారానే సమాజంలో సానుకూల ఆలోచనలను నాటవచ్చు మరియు సమాన సమాజాన్ని నిర్మించవచ్చు. పాఠశాలలను తెరిచి గ్రామీణ ప్రాంతాల్లో విద్యను అందించిన గౌతమ్ బుద్ధ విద్యా సంస్థ కృషి ప్రశంసనీయం' అనిల్ కుమార్ బేల్దార్ అన్నారు. 'మెరుగైన సమాజాన్ని నిర్మించడానికి విద్య ఒక్కటే మార్గం. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో స్థాపించబడిన గౌతమ్ బుద్ధ విద్యా సంస్థ ఈ ప్రాంతంలోని అనేక మంది విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు జ్ఞానోదయం కలిగించింది' అని రాజ్యాంగ పరిరక్షణ కమిటీ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ బేల్దార్ అన్నారు. గౌతమ్ బుద్ధ విద్యా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కాశీనాథ్ చెల్వా ప్రసంగం చేస్తూ, 'ఈ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే ముఖ్యమైన లక్ష్యంతో నేను 1984లో విద్యా సంస్థను



స్థాపించాను. ఇది ప్రాథమిక స్థాయి నుండి గ్రాడ్యుయేషన్ వరకు వందలాది మంది విద్యార్థులకు విద్య ఇవ్వడం ద్వారా సేవలందించింది. మనమందరం బుద్ధుడు, బసవ మరియు అంబేద్కర్ ఆశయాలతో ముందుకు సాగాలి.' పూజ్య ధమ్మదీప హాలహల్లి, పూజ్య నౌపాల భాల్కి మరియు భిక్షు సంఘం గౌతమ బుద్ధుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముందు, గ్రామంలో గౌతమ బుద్ధుని చిత్రపట ఊరేగింపు జరిగింది. తరువాత, పాఠశాల పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించబడ్డాయి. కార్యక్రమంలో ప్రముఖులు శివరాజ్ హసనాకర్, ఎల్‌జీ గుప్తా, లక్ష్మీబాయి నారాయణరావు చెల్వా, ప్రేమసాగర్ దండేకర్, సిద్రామ దేశ్‌ముఖ్, దశరథ గురు, తిప్పన్న శివపురే, డిజి జగతాప, మహేష్ గోరానల్కర్, ప్రశాంత్ దొడ్డి, వినయకుమార్ మాలగే, మనోహర్ మైసే, రాజప్ప గూనల్లికర్, దిలీప్ భోంస్లే, వినోద్ అప్పే, వినోద్‌కుమార్ బాండేజ్, ఈశ్వరప్ప గైక్వాడ్, జ్ఞానచంద ఖాన్‌వాడ్, సుర్యకాంత చెల్వా, సుర్యకాంత చెల్వా సూర్యకాంత సాధురే, శరణు పూలే, నర్సింహ గొమ్‌దేరే, సందీప్ దండే, తుక్కప్ప గురు, సంతోష్ పూలే, రవీంద్ర చెల్వ, బాబు భావిదొడ్డి, మున్నెమ్మ హావగెప్ప, శోభావతి జంజీరె, చంద్రకళ బడిగేర్, మంజుల భావిదొడ్డి, పునిత చెల్వ చెల్వ ప్వాడ్, పునిత చెల్వ ప్వాడ్, ఎన్. ప్రస్తుతం. ఈ సందర్భంగా వివిధ రంగాలలో సాధించిన సాధకులను సత్కరించినట్లు గౌతమ బుద్ధ విద్యా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ కాశీనాథ్ చెల్వా ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

# విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ప్రత్యేక ఎజెండా అమలు చేయాలి

**పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు**

**హన్మకొండ, 21 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్):**

విశ్వవిద్యాలయాల అభివృద్ధి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని వీడాలని, తక్షణమే విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ప్రత్యేక ఎజెండాను రూపొందించి అమలు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు డిమాండ్ చేశారు. ఆదివారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్‌లో పి.డి.ఎస్.యు కేయూ కార్యవర్గ సమావేశం బి. బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బి. నరసింహారావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1000 కోట్ల నిధులు కేటాయించడం అభినందనీయమని, అయితే ఇతర విశ్వవిద్యాలయాల అభివృద్ధి పట్ల సవతి తల్లి ప్రేమను చూపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అన్ని విశ్వవిద్యాలయాలకు సమానంగా నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం, యూజీసీ అధికారులు దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం పి.డి.ఎస్.యు రూపొందించిన యూనివర్సిటీ విద్యార్థుల ఎజెండాను అమలు చేయాలని, ఇందుకోసం యూనివర్సిటీ విద్యార్థులంతా సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా




పి.డి.ఎస్.యు రూపొందించిన విద్యార్థుల ఎజెండాలో ప్రతి విశ్వవిద్యాలయానికి రూ.1000 కోట్ల నిధులు కేటాయించడం, విద్యార్థుల మెస్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వమే భరించడం, ఖాళీగా ఉన్న టీచింగ్ మరియు నాన్%-%టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయడం, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులన్నింటినీ రెగ్యులర్ కోర్సులుగా మార్చడం, ఫెలోషిప్ లేని పీహెచ్‌డీ విద్యార్థులకు నెలకు రూ.35 వేల ఫెలోషిప్, పీజీ విద్యార్థులకు నెలకు రూ.5 వేల స్కాలర్‌షిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎల్ఎల్‌బి తదితర టెక్నికల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు, ప్రతి విద్యార్థికి హెల్త్ ఇన్సూరెన్స్, మెస్ డిపాజిట్ విధానం రద్దు, ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించడం, యూనివర్సిటీ విద్యార్థి ఎన్నికలు నిర్వహించడం, హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించడం, కేయూ బాలికల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించడం, ఎల్ఎల్‌బి విద్యార్థులకు యూనివర్సిటీలోనే బోధనతో పాటు వసతి కల్పించాలని కోరారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం యూజీసీ నూతన ముసాయిదాను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకులు బి. అజయ్, కేయూ ప్రధాన కార్యదర్శి వి. కావ్య, ఉపాధ్యక్షులు పి. అనూష, లోకేష్, యాదగిరి, సహాయ కార్యదర్శులు గణేష్, పృధ్వీరాజ్, వంశీ, కోశాధికారి సంగీత, నాయకులు శ్రీకాంత్, నాగరాజు, అనిల్, వంశీ, నందు తదితరులు పాల్గొన్నారు.

# బీమారం రోమన్ క్యాథలిక్ చర్చిలో పుల్లూరి నర్సయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ





**హన్మకొండ, 21 డిసెంబర్ 2025 (జై భీమ్ న్యూస్)**

క్రీస్తు జన్మదిన వేడుకల (క్రిస్మస్) సందర్భంగా బీమారం రోమన్ క్యాథలిక్ చర్చిలో పుల్లూరి నర్సయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద వృద్ధులు, ఒంటరి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ట్రస్ట్ సభ్యులు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజంలో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న, కుటుంబ సభ్యుల ఆదరణకు దూరమైన అణగారిన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తమ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. “పొరుగువారిని ప్రేమించు, ఆపదలో ఉన్నవారిని ఆదుకో” అన్న దైవ సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని, మానవత్వంతో పేదలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్మన్ పి.ఎన్. మూర్తి తన తాతగారైన దివంగత పుల్లూరి నర్సయ్య జ్ఞాపకార్థం ఈ సేవా కార్యక్రమాలను చేపడుతున్నారని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. నర్సయ్య తన జీవితకాలంలో పేదల పట్ల అపారమైన దయాగుణం కలిగి ఉండేవారని, వారి ఆశయ సాధనలో భాగంగా వివిధ ప్రాంతాల్లో దుప్పట్లు, చీరల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. దేవుడు మన నుంచి కోరుకునేది ఆడంబరాలు కాదని, తోటి మనుషుల పట్ల చూపించే కనికరం మరియు మానవత్వమేనని ఆయన ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ తాటికొండ జోసెఫ్ మాట్లాడుతూ, పేదల పట్ల దయ కలిగి ఉండాలని, వితంతు వృద్ధులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. మనం ఏదైనా వస్తువు కొనుగోలు చేసినప్పుడు, అవసరంలో ఉన్నవారికి చిన్న సహాయం అయినా చేయాలని సూచించారు. చర్చి ఇన్‌చార్జ్ ఫాదర్ గంగారపు అను కిరణ్ ఈ సేవా కార్యక్రమంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ పుల్ల శ్రీనివాస్, చర్చి గురువులు ఫాదర్ తాటికొండ జోసెఫ్, ఫాదర్ గంగారపు అను కిరణ్, కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ సంగాల ఎఫ్రామ్ రాజ్ %-% సుధారాణి దంపతులు, చర్చి సిస్టర్లు లిల్లీ, జ్యోతి, ఉపదేశి సంగాల బాబు, కల్వాల ప్రవీణ్, ఆర్.సి.యం చర్చ్ అధ్యక్ష%-%కార్యదర్శులు సంగాల రమేష్, సంగాల పరమేష్, కొండపలకల భాస్కర్, పి. శోభ, సంగాల యూదా, కోటేశ్వర్, ఆర్. సురేష్, కిషన్, సుమన్, పి. వరమా, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు. సాయం పొందిన మహిళలు ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గాదె ఇన్నయ్య అరెస్టు దేనికి నిదర్శనం

**మాజీ మావోయిస్ట్, సామాజిక కార్యకర్త గాదె ఇన్నయ్యపై ఎన్ఐఏ కేసు**


**జాఫర్ ఘడ్ లోని ఇన్నయ్యకు చెందిన మాఇల్లు అనాథశ్రమంలో ఎన్ఐఏ సోదాలు**


**అరెస్టు చేసి తీసుకెళ్లారు**

**ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా కు వ్యతిరేకంగా మాట్లాడిన ఇన్నయ్య**

**మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణలతో అరెస్ట్ చేశారు**

**200 మంది అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పిస్తున్న ఇన్నయ్య**





**జాఫర్ ఘడ్ జై భీమ్ న్యూస్:-**

ప్రముఖ సామాజికవేత్త మాజీ నక్సల్స్ సానుభూతిపరుడు గాదె ఇన్నయ్యను నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ అధికారులు ఆదివారం అరెస్టు చేశారు. అరెస్ట్ వివరాలను గోప్యంగా ఉంచుతూ గాదె ఇన్నయ్యను పట్టుకున్నారు.జఫర్ ఘడ్ లోని మా ఇల్లు అనాథాశ్రమంలో సోదాలు నిర్వహించారు.ప్రస్తుతం గాలి ఇనయ్య తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను,దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారు. సామాజికపరంగా ప్రజాస్వామ్యవాదుల రక్షణ పరంగా ఎంతో కృషి చేస్తున్న 200 మంది అనాథ పిల్లలకు ఆశ్రయమిస్తున్నారు.





ప్రస్తుతం గాదె ఇన్నయ్య అరెస్టుపై రాష్ట్ర ప్రజలతో పాటు దేశ ప్రజలు విభిన్నమైన వాదనలు వినిపిస్తూ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నప్పటికీ కేవలం గాదె ఇన్నయ్య మొన్న జరిగిన ఎన్కౌంటర్లో మరణించిన హిడ్మా అంత్యక్రియల వద్ద కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పై ఆరోపణలు చేశారనే నెపంతో కేసు కట్టి అరెస్టు చేశారు.ప్రస్తుతం అరెస్టు వివరాలతో పాటు గాదె ఇన్నయ్య భవిష్యత్తుపై తెలంగాణ వాదులు దేశ ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఆరెస్టులకు సంబంధించిన కేసుల వివరాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**హన్మకొండ, 22 డిసెంబర్ 2025(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని నేడు (సోమవారం – 22 డిసెంబర్ 2025) రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదివారం ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. పరిపాలనాపరమైన కారణాల నేపథ్యంలో ఈరోజు జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించలేమని కలెక్టర్ పేర్కొన్నారు. సాధారణంగా జిల్లా ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను నేరుగా జిల్లా అధికారులకు అందజేయడానికి ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని, అయితే అనివార్య పరిస్థితుల కారణంగా ఈ కార్యక్రమాన్ని రద్దు చేయాల్సి వచ్చిందని ఆమె వివరించారు. ప్రజావాణి కార్యక్రమం రద్దు అయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి, ఈరోజు జిల్లా కలెక్టరేట్‌కు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజావాణి తదుపరి నిర్వహణ తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. అలాగే ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటుందని, సంబంధిత శాఖల అధికారులను సంప్రదించడం ద్వారా ప్రజలు తమ సమస్యలను తెలియజేయవచ్చని కలెక్టర్ సూచించారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో కొండేటి శ్రీధర్

**కేశవ్ మెమోరియల్ కళాశాల ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో జరిగిన మహా పడిపూజ**



**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

హైదరాబాద్ నారాయణగూడా లోని కేశవ్ మెమోరియల్ కళాశాల ప్రాంగణంలో నేడు భక్తిశ్రద్ధలతో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రివర్యులు జీ కిషన్ రెడ్డి నిర్వహించగా,పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు & తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ప్రత్యేకంగా హాజరై అయ్యప్ప స్వామిని దర్శించుకుని పడిపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ,అయ్యప్ప స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, ఐక్యత కలగాలని ఆకాంక్షించారు. సమాజంలో సద్భావన పెంపొందించడంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అయ్యప్ప నామస్మరణతో నారాయణగూడా ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ మహా పడిపూజ కార్యక్రమం భక్తుల మనసులను ఆకట్టుకుంటూ ప్రశాంతంగా ముగిసింది.

# తదుపరి దశ ఓటర్ల జాబితా సవరణ తెలంగాణలోనే: సీఈసీ జ్ఞానేశ్ కుమార్

**ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో తెలంగాణ రోల్ మోడల్‌గా నిలవనుందన్న సీఈసీ**

**బీహార్‌లోని విజయవంతమైన నమూనాను ఇక్కడ అమలు చేయనున్నట్లు వెల్లడి**

**భారత ఎన్నికల వ్యవస్థకు బూత్ స్థాయి అధికారులే వెన్నెముక అని వ్యాఖ్య**

**పట్టణ ఓటర్ల ఉదాసీనత వల్లే పోలింగ్ శాతం తగ్గుతోందని స్పష్టం**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ విషయంలో తెలంగాణ త్వరలో దేశానికే ఆదర్శంగా నిలవనుందని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో బూత్ స్థాయి అధికారుల (బీఎల్‌వో) సమావేశంలో ఆయన మాట్లాడారు. తదుపరి దశ ఓటర్ల జాబితా సవరణ తెలంగాణలోనే జరగనుందని తెలిపారు. ఇటీవలే బీహార్‌లో ఎలాంటి లోపాలు లేకుండా విజయవంతంగా పూర్తిచేసిన ప్రక్రియను ప్రామాణికంగా తీసుకోవాలని సూచించారు. అక్కడ సుమారు 7.5 కోట్ల మంది ఓటర్లు అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొన్నా, ఒక్క ఫిర్యాదు కూడా నమోదు కాలేదని, రీపోలింగ్ లేదా రీకౌంటింగ్ అవసరం రాలేదని గుర్తుచేశారు. ఈ విజయానికి కారణమైన బీహార్ బీఎల్‌వోలను ఆయన అభినందించారు. భారత ఎన్నికల వ్యవస్థకు బీఎల్‌వోలే వెన్నెముక అని, ఓటర్ల జాబితా ప్రక్షాళన విజయం వారి నిబద్ధత, కృషిపైనే ఆధారపడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉండటానికి ఓటర్ల ఉదాసీనతే ప్రధాన కారణమని వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు మాత్రం ఉత్సాహంగా క్యూలలో నిలబడి ఓటు హక్కు వినియోగించుకుంటూ దేశానికి మార్గనిర్దేశం చేస్తున్నారని ప్రశంసించారు. ప్రపంచమంతా భారత ఎన్నికల ప్రక్రియను ఎంతో ఆసక్తిగా గమనిస్తోందని చెప్పారు. 28 రాష్ట్రాలు, 8 కేంద్రపాలిత ప్రాంతాల్లో 90 కోట్లకు పైగా ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. 1995లో ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెమోక్రసీ అండ్ ఎలక్టోరల్ అసిస్టెన్స్‌లో సభ్యదేశంగా చేరిన భారత్, మూడు దశాబ్దాల తర్వాత దానికి ఛైర్మన్‌గా ఎదగడం గర్వకారణమని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర?న్, సీనియర్ డిప్యూటీ సీఈసీ పవన్ కుమార్ శర్మ, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ చరిత్రలోనే తొలిసారి..

**కొండెక్కిన కోడిగుడ్డు ధర!**
**రికార్డు స్థాయికి చేరిన కోడిగుడ్డు ధరలు**
**రిటైల్ మార్కెట్లో ఒక్కో గుడ్డు ధర రూ.8**
**ఉత్పత్తి తగ్గడమే ధరల పెరుగుదలకు ప్రధాన కారణం**
**మరో రెండు నెలల పాటు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

సామాన్యుడి పౌష్టికాహారమైన కోడిగుడ్డు ధరలకు రెక్కలొచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు రికార్డు స్థాయికి చేరడంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. కొద్ది నెలల క్రితం రిటైల్ మార్కెట్లో రూ.5 నుంచి రూ. 6 వరకు పలికిన ఒక్కో గుడ్డు ధర, ప్రస్తుతం రూ.8కి చేరింది. హెూల్‌సేల్ మార్కెట్లోనే గుడ్డు ధర రూ.7.30 పైగా పలుకుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. కొద్ది రోజుల క్రితం వరకు 30 గుడ్లు ఉన్న ట్రే ధర రూ.160 నుంచి రూ.170 మధ్య ఉండగా, ఇప్పుడు హెూల్‌సేల్‌లోనే రూ.210 నుంచి రూ.220కి పెరిగింది. మరోవైపు, నాటు కోడిగుడ్డు ధర ఒక్కొక్కటి రూ.15 వరకు విక్రయిస్తున్నారు. డిమాండ్‌కు తగిన ఉత్పత్తి లేకపోవడమే ఈ ఆకస్మిక పెరుగుదలకు ప్రధాన కారణంగా పౌల్ట్రీ పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. గతంలో తెలుగు రాష్ట్రాల్లో రోజుకు సుమారు 8 కోట్ల గుడ్ల ఉత్పత్తి జరిగేది. అయితే, కోళ్లకు అవసరమైన దాణా, మక్కలు, చేపపొట్టు వంటి ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడంతో చాలా మంది రైతులు ఫారాల నిర్వహణను నిలిపివేశారు. దీంతో గుడ్ల ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. "ప్రస్తుతం హెూల్‌సేల్‌లో రూ.7.30, రిటైల్‌లో రూ.8 పలుకుతున్న ధర పౌల్ట్రీ చరిత్రలోనే ఆల్ టైమ్ గరిష‘ం. మరో రెండు నెలల పాటు ఇదే ధర కొనసాగే అవకాశం ఉంది" అని కోడిగుడ్ల వ్యాపారి ఒకరు తెలిపారు. ఉత్పత్తి సాధారణ స్థాయికి వచ్చే వరకు ధరలు తగ్గే అవకాశం లేదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ గన్ మన్ కృష?చైతన్య ఆత్మహత్యాయత్నం!

**హైదరాబాద్ లో కలకలం**
**తన నివాసంలో సర్వీస్ గన్ తో కాల్చుకున్న కృష?చైతన్య**
**ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రిలో చికిత్స**




హైదరాబాద్, జై భీమ్ న్యూస్

బతికే అవకాశాలు అంతంతమాత్రంగా ఉన్నాయని వైద్యులు చెప్పారన్న రంగనాథ్ హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వద్ద గన్ మన్ గా పనిచేస్తున్న కృష?చైతన్య ఆత్మహత్యాయత్నం చేశాడు. కృష?చైతన్య ఈ ఉదయం తన ఇంట్లో సర్వీస్ గన్ తో కాల్చుకుని ఆత్మహత్యాయత్నం చేయగా, అతడిని కుటుంబ సభ్యులు హుటాహుటీన హైదరాబాద్ ఎల్బీనగర్ లోని కామినేని హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం కృష?చైతన్య ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. కాగా, ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే హైడ్రా కమిషనర్ రంగనాథ్ కామినేని ఆసుపత్రికి చేరుకుని, వైద్యులతో మాట్లాడి అతడి పరిస్థితిని తెలుసుకున్నారు. కృష?చైతన్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందరరేగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, కృష?చైతన్య పరిస్థితి అత్యంత విషమంగా ఉందని, అతడు బతికే అవకాశాలు అంతంతమాత్రమేనని వైద్యులు చెప్పారని వెల్లడించారు.

# రూ. 14.61 కోట్ల సైబర్ మోసం...


**నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు!**
**సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన హైదరాబాద్ వైద్యుడు**
**సైబర్ క్రిమినల్స్‌కు మ్యూల్ బ్యాంక్ ఖాతాలు సమకూర్చిన నిందితులు**
**నిందితుల కస్టడీ కోరుతూ కోర్టులో పోలీసుల పిటిషన్**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన భారీ సైబర్ మోసం కేసులో కీలక ముందడుగు పడింది. నకిలీ పెట్టుబడుల పేరుతో ఓ వైద్యుడి నుంచి ఏకంగా రూ.14.61 కోట్లు కొల్లగొట్టిన ఘటనలో నలుగురు నిందితులను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు అరెస్ట్ చేశారు. రాష్ట్ర చరిత్రలో ఒకే వ్యక్తి ఇంత భారీ మొత్తంలో మోసపోవడం ఇదే మొదటిసారి కావడంతో ఈ కేసు దర్యాప్తును అధికారులు అత్యంత ప్రతిష‘త్మకంగా తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఖమ్మం జిల్లా సత్తుపల్లికి చెందిన బ్రహ్మానాయుడు, పవన్, మణిరామ్, శివకృష?ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన సైబర్ నేరగాళ్లకు వీరంతా మ్యూల్ బ్యాంక్ ఖాతాలు సమకూర్చినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. వైద్యుడి నుంచి కాజేసిన డబ్బును ఈ ఖాతాల ద్వారానే ప్రధాన నిందితులు బదిలీ చేసుకున్నట్లు గుర్తించారు. అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను మరింత లోతుగా విచారించేందుకు ఐదు రోజుల కస్టడీకి అనుమతించాలని కోరుతూ పోలీసులు నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం కోర్టు తన నిర?యాన్ని వెలువరించనుంది. నిందితుల విచారణ ద్వారా ఈ సైబర్ మోసం వెనుక ఉన్న ప్రధాన సూత్రధారుల గుట్టు రట్టు చేయవచ్చని సైబర్ క్రైమ్ పోలీసులు భావిస్తున్నారు.

# బాలీవుడ్ నటి నోరా ఫతేహి కారుకు ప్రమాదం





**తలకు స్వల్ప గాయాలు**

బాలీవుడ్ ప్రముఖ నటి, డ్యాన్సర్ నోరా ఫతేహి ముంబైలో జరిగిన రోడ్డు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డారు. ఆమె ప్రయాణిస్తున్న కారును మద్యం మత్తులో ఉన్న ఓ డ్రైవర్ బలంగా ఢీకొట్టడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో సన్‌బర్న్ ఫెస్టివల్‌లో ప్రదర్శన ఇచ్చేందుకు వెళ్తుండగా నోరా ఫతేహి కారు ప్రమాదానికి గురైంది. మద్యం తాగి వాహనం నడుపుతున్న వ్యక్తి ఆమె కారును ఢీకొట్టాడు. దీంతో ఆమెను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. ఆమెకు తీవ్రమైన గాయాలేవీ కాలేదని, ఆరోగ్యం నిలకడగా ఉందని పోలీసులు ధ్రువీకరించారు. ప్రమాదం అనంతరం నోరా ఫతేహి తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ వీడియో పోస్ట్ చేశారు. "నేనొక తీవ్రమైన కారు ప్రమాదానికి గురయ్యాను. తాగి నడుపుతున్న వ్యక్తి నా కారును ఢీకొట్టాడు. ఆ దెబ్బకు నేను కారులో అటు ఇటు పడిపోయాను. నా తల కిటికీకి బలంగా తగిలింది" అని ఆమె వివరించారు. ఈ ఘటన చాలా భయంకరంగా, బాధాకరంగా అనిపించిందని, తన ప్రాణాలు కళ్ల ముందే కదిలినట్లు అనిపించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తనకు స్వల్ప గాయాలు, వాపులు ఉన్నాయని, కొంతకాలం నొప్పితో బాధపడాల్సిందేనని తెలిపారు. ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ముంబై పోలీసులు.. నిందితుడిని అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ర్యాష్ డ్రైవింగ్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.



# అందరూ నాతో ఫ్లర్ట్ చేస్తారు.. కానీ నేను వెళ్లేది అతని దగ్గరికే: ప్రియాంక చోప్రా

స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా తన భర్త, అమెరికన్ పాప్ సింగర్ నిక్ జోనస్ ఎంతటి రొమాంటిక్ మనిషన్న విషయాన్ని ఓ ఆసక్తికర సంఘటనతో పంచుకున్నారు. కర్వా చౌత్ పండుగ రోజున ఉపవాస దీక్ష విరమించేందుకు, చంద్రుడిని చూపించడానికి నిక్ తనను ప్రత్యేకంగా విమానంలో మేఘాల పైకి తీసుకెళ్లాడని ప్రియాంక వెల్లడించారు. ఈ విషయాన్ని ఆమె నెట్‌ఫ్లిక్స్‌లో ప్రసారమయ్యే 'ది గ్రేట్ ఇండియన్ కపిల్ శర్మ షో'లో అతిథిగా పాల్గొన్నప్పుడు తెలిపారు. ఈ షోలో కపిల్ శర్మ సరదాగా.. "ఇక్కడ నేను మీతో ఫ్లర్ట్ (సరసమాడటం) చేస్తే సబ్‌టైటిల్స్ వస్తాయి. ఒకవేళ నిక్ అది చదివితే ఎలా?" అని అడగ్గా, ప్రియాంక నవ్వుతూ సమాధానమిచ్చారు. "నిక్‌కు ఇలాంటివి అలవాటే. అందరూ నాతో ఫ్లర్ట్ చేస్తారని అతనికి తెలుసు. కానీ రోజు చివరికి నేను ఇంటికి వెళ్లేది అతని దగ్గరికే కదా" అంటూ తన భర్తపై ఉన్న నమ్మకాన్ని తెలియజేశారు. ఒకానొక మ్యూజిక్ వీడియోలో నిక్‌ను చూశాకే, అతనితో డేట్‌కు వెళ్లాలని నిర?యించుకున్నానని ఆమె గుర్తుచేసుకున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే, ప్రియాంక చోప్రా ప్రస్తుతం ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో సూపర్ స్టార్ మహేశ్ బాబు హీరోగా తెరకెక్కుతున్న 'వారణాసి' సినిమా షూటింగ్ కోసం హైదరాబాద్‌లో ఉన్నారు. దీంతో పాటు హృతిక్ రోషన్ తొలిసారిగా దర్శకత్వం వహించనున్న 'క్రిష్ 4'లో కూడా ఆమె నటించనున్నారు. అలాగే 'ది బ్లఫ్' అనే యాక్షన్ డ్రామాలో 19వ శతాబ్దానికి చెందిన పైరేట్‌గా కనిపించనున్నారు. ఆమె చివరిసారిగా 'హెడ్స్ ఆఫ్ స్టేట్' చిత్రంలో జాన్ సెనా, ఇద్రిస్ ఎల్బాలతో కలిసి నటించారు.